TIMES OF VARTHA (12-12-2024)MAADKA_times of varha main (13-2).qxd 12/12/2024 5:53 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ గురువారం, 12 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 127 పేజీలు 08 వెల : 6/-


## టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందన.. సీడీఎఫ్ నిధులను దుర్వినియోగం కానివ్వం

- భువనగిరి హౌసింగ్ బోర్డ్ డ్రైనేజీ పైప్‌లైన్ అస్తవ్యస్త పనులను పరిశీలించిన అధికారులు
- నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులను కాంట్రాక్టర్‌తో చేయిస్తాం
- డ్రైనేజీ మురికి నీరుగృహాలలో ప్రవహించకుండా 24 గంటల్లో చర్యలు చేపడుతాం
- నాణ్యత ప్రమాణాలు కలిగిన 300ఎంఎం పైపులను వేస్తున్నాం
- యాదాద్రి భువనగిరి జిల్లా పంచాయతీరాజ్ అధికారుల వెల్లడి
- హౌసింగ్ బోర్డ్ పైప్ లైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించాల్సిన భాధ్యత పంచాయతీరాజ్, మున్సిపల్ ఇంజనీర్లదే
- మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతన ప్రమోద్ కుమార్

8లో..



## 'చేతి'కి ఓటేస్తే..
# చేతగాని సీఎంను రుద్దారు

- ఆత్మగౌరవ తెలంగాణలో విష సంస్కృతి
- నమ్మి అధికారం ఇస్తే అస్తిత్వాన్ని దెబ్బతీస్తారా?
- చేతి గుర్తుకు ఓటేస్తే చేతగాని సిఎంను నెత్తిన రుద్దారు
- మళ్లీ మేం రాగానే ఇందిర, రాజీవ్ సంస్థల పేర్లను మారుస్తాం
- కాంగ్రెస్‌తల్లిని గాంధీ భవన్‌కు పంపిస్తాం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి కెటిఆర్ లేఖ
- నమ్మి అధికారమిస్తే ఆగం చేయడమే కాక అస్తిత్వాన్ని దెబ్బతీస్తారా?



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆత్మగౌరవం, స్వయంపాలన నినాదాలతో సాధించుకున్న తెలంగాణలో విష సంస్కృతిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయమని గుర్తుంచుకోవాలన్నారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ , ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి సంస్థ పేరును మార్చడంతో పాటు తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మీ పార్టీ కార్యాలయమైన గాంధీభవన్ కు సకల మర్యాదలతో సాగనంపుతామని నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా స్పష్టంచేస్తున్నానన్నారు. చేతనైతే హామీలు అమలుచేయాలని, లేదంటే తెలంగాణ ప్రజల ముందు లెంపలేసుకుని క్షమాపణలు కోరాలన్నారు. అంతేకానీ మేము పదేళ్లలో పెంచిన రాష్ట్ర సంపదను దోచుకుని, ఘనమైన తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను చెరిపేస్తామంటే సహించేది లేదని, మళ్లీ తెలంగాణను దశాబ్దాల సంక్షోభంలోకి నెట్టివేసి చేతులు దులుపుకుంటామంటే మాత్రం చూస్తూ ఊరుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని కెటిఆర్ ఆ లేఖలో పేర్కొన్నారు. సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయిందని, మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయిందని ఎద్దేవా చేశారు. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాది పాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయిందని విమర్శించారు. దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీదని, కాంగ్రెస్‌కు అధికారమిస్తే ఏకకాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యిందన్నారు.

### భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే..

అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే అన్నారు. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభు త్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదని, యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తె లంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోందన్నారు.

### ప్రజాధనాన్ని లూటీచేశారు..

అతి తక్కువ కాలంలో అత్యధిక

మిగతా 9లో..

## ఉత్తమ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అవార్డులిస్తాం

- ప్రజల మనస్సు చదివితేనే రాజకీయ నేతలవుతారు
- బోడేపూడి, నర్రా రాఘవరెడ్డి, రజబ్ అలీ, వైఎస్ఆర్, ఓంకార్, జైపాల్‌రెడ్డి స్ఫూర్తి
- ప్రజాప్రతినిధుల శిక్షణ కార్యక్రమంలో శ్రీధర్‌బాబు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,
- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


రానున్న కాలంలో ప్రతి ఏటా ఉత్తమ పార్లమెంటేరియన్ తరహాలో ఉత్తమ ఎమ్మెల్యే, ఉత్తమ ఎమ్మెల్సీలకు అవార్డులు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంటామని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. గత పదేండ్ల కాలంలో ఎప్పుడు కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించలేదని తెలిపారు. శాసనసభ సమావేశాలకు, రాజకీయ పార్టీలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. అయినా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాకపోవడం శోచనీయమన్నారు. శిక్షణా కార్యక్రమాలకు హాజరు కావాలని ఆయన కోరారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎంసీఆర్ హెచ్ఆర్డీలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు రెండ్రోజులపాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ తదితరులు జ్యోతి ప్రజ్వలనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధికి పదవి మహోన్నతమైందన్నారు.

మిగతా 9లో..

## దేశానికి వినూత్న ఆవిష్కరణలు అందించాలి

- 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్'లో ప్రధాని మోదీ
- దేశంలో 51 కేంద్రాల్లో 17 అంశాలపై ఆవిష్కరణలు
- ఐఐటీ హైదరాబాద్‌లో వ్యవసాయ రంగంపై పోటీలు

**కంది :** వినూత్నంగా ఆలోచించే యువత, సాంకేతికపరమైన శక్తి సంపత్తులే భారత్ బలాలని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. బుధవారం దేశవ్యాప్తంగా 51 కేంద్రాల్లో ప్రారంభమైన ఏడో విడత స్మార్ట్ ఇండియా హ్యాకథాన్–2024 ఫైనల్‌లో పాల్గొన్న 1,300కు పైగా విద్యార్థి బృందాలను ఉద్దేశించి ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. దేశానికి వినూత్నమైన ఆవిష్కరణలు అందించాలని.. సామాజిక సమస్యలకు సాంకేతిక పరిష్కారం చూపాలన్నారు. ఈ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లాంఛనప్రాయ కార్యక్రమం కాదని.. దేశ యువత నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకుఓ వేదికని చెప్పారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రారంభమైన నాటి నుంచి లక్షలాది మంది యువత ఇందులో భాగస్వాములయ్యారని, ఇప్పటివరకు చేసిన ఆవిష్కరణలు చాలా సమస్యలకు పరిష్కారం చూపాయని వెల్లడించారు. ఈసారి 17 విభిన్న అంశాల్లో ఈ పోటీలు జరుగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్‌లో వ్యవసాయం రంగంపై విద్యార్థులు ఆవిష్కరణలు రూపొందిస్తున్నారు. దేశం నలుమూలల నుంచి 200 మంది వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు 26 జట్లుగా ఏర్పడి 36 గంటల



పాటు శ్రమించి వ్యవసాయ రంగంలోని సమస్యలకు పరిష్కారాలు కనుగొననున్నారు. ఇందులో రైతులు పంట వేసుకునేటప్పుడు విత్తనాల దగ్గరినుంచి ఉత్పత్తులను అమ్ముకునేవరకు అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించేందుకు ఫసల్ బజార్, ఫసల్ నీతి, కృషి ఆరోగ్య, కర్షక్ సేథు పేర్లతో మొబైల్ యాప్‌లు, వెబ్‌సైట్లను తయారు చేస్తున్నారు. ఏ వాతావరణంలో ఏ పంట వేసుకోవాలి, చీడపీడల నివారణ, అధిక దిగుబడి కోసం ఏ పురుగుల మందులు, ఏ ఎరువులను వాడాలి..

మిగతా 9లో..

## రాజ్యసభ చైర్మెన్‌ది పక్షపాత ధోరణి

- నిబంధనలకు విరుద్ధంగా రాజకీయాలు నడుపుతున్నారు
- ఆయనను తొలగించేందుకే అవిశ్వాసం
- విలేకరుల సమావేశంలో ఇండియా బ్లాక్

న్యూఢిల్లీ : రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఇండియా బ్లాక్ పార్టీలు విమర్శించాయి. నిబంధనలకు విరుద్ధంగా ఆయన రాజకీయాలు నడుపుతున్నారని ధ్వజమెత్తాయి. అందుకే జగదీప్ ధన్కర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టామని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. బుధవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజ్యసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. ధన్కర్ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా పని చేస్తున్నారని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిలా వ్యవహరిస్తున్నారని, అనుభవజ్ఞులైన ప్రతిపక్ష నేతలను సభలో మాట్లాడకుండా తరచూ అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఆయన ప్రతిపక్షం పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. సభను నియమ నిబంధనలతో కాకుండా రాజకీయాలతో నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. ఉపరాష్ట్రపతి పదవి రాజ్యాంగ బద్ధంగా రెండోది. ఇప్పటి వరకు ఆ పదవి నుంచి తొలగించే తీర్మానం ఎన్నడూ రాలేదు. ఎందుకంటే గతంలో అధికారంలో ఉన్న వారందరూ ఎప్పుడూ రాజకీయంగా లేరు.



కానీ నేడు పార్లమెంటులో రాజకీయాలు జరుగుతున్నాయని చెప్పవలసి వచ్చింది. అధికార పార్టీ సభ్యులు మాట్లాడినప్పుడు జోక్యం చేసుకోరు. అదే ప్రతిపక్ష సభ్యులు మాట్లాడితే వెంటనే జోక్యం చేసుకుంటారు. స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో పక్షపాతంతో కూడిన వైఖరి వల్ల అవిశ్వాస తీర్మానం తీసుకురావాల్సి వచ్చింది. చైర్మెన్ కొన్నిసార్లు ప్రభుత్వాన్ని పొగిడేవారు. మరి కొన్నిసార్లు తనను తాను ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తినని పేర్కొనేవారు. నేతలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసేవారు" అని ఖర్గే అన్నారు. "సభా నాయకుడు మాట్లాడినప్పుడు ఎంత అవకాశం ఇస్తారో, ప్రతిపక్షనేతగా తాను మాట్లాడినప్పుడు కూడా అంతే అవకాశం ఇవ్వాలి. అదే రూల్ చెబుతోంది. కానీ చైర్మెన్ అలా చేయరు. అతని ప్రవర్తన దేశ గౌరవాన్ని దెబ్బతీసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఆయన అలాంటి

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024



## యాదగిరిగుట్ట గిరి దర్శనం చేసుకున్న పుట్టపాక అయ్యప్ప స్వాములు బృందం



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్ట గిరి ప్రదక్షణ ముగించుకున్న పుట్టపాక అయ్యప్ప స్వాములు సన్నిధాన బృందం ఈ కార్యక్రమంలో గురుస్వామి కర్నాటి నరసింహ, బొల్లెపల్లి వెంకటేష్,గజం శ్రవణ్ కుమార్, వంగూరి లింగస్వామి గోలి వెంకటేష్, పొట్టబత్తిని అంబదాస్, ఏలే మహేశ్వరం,గూడ యాదగిరి కర్నాటి మంగమ్మ ,కర్నాటి శంకర్ ఉయ్యాల సత్యం,అనుముల చెన్నయ్య దర్శనం చేసుకున్నారు.

## జీపీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్ చేసిన టియు ఐసి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిచ్ పల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు బి. మురళి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని 12, 741 గ్రామ పంచాయతీలలో సుమారు 50 వేల పైగా మల్టీపర్పస్ వర్కర్స్ గా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ వర్కర్లు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.ధరలు పెరుగుతున్నా,వేతనాలు పెరగడం లేదన్నారు.జీపీ కార్మికులకు 4 నుంచి 6 నెలలగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కనీస వేతనాలను జీవో 11 లేదా 14 ప్రకారం ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రకారం గ్రామపంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలన్నారు. ఇందిరమ్మ గృహాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో జీపీ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రతి నెల శానిటేషన్ వస్తువులు, భద్రతా పరికరాలు ఇవ్వాలన్నారు. ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు ఇవ్వాలని, రోజుకు 8 గంటలే పని చేయించాలన్నారు. ప్రతి ఆదివారం సెలవు ఇవ్వాలని, పంచాయతీ సెక్రెటరీ, సర్పంచుల వేధింపులు ఆపాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే కార్యచరణ రూపొందించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులను ఉద్యమ బాట పట్టిస్తామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకులు మోహన్, సాయిబాబా, జీపీ కార్మికులు రమేష్, గంగాధర్, సాయిలు, గంగారం, కిషన్, సుజాత, రాజేశ్వర్, నవీన్, సుమన్, శ్రీకాంత్, దుర్గా, తదితరులు పాల్గొన్నారు.

## సంఘటితంగా పోరాడి హక్కుల సాధనకు కృషి చేద్దాం

**టి ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్**

**భీంగల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులుగా సృజన్ కుమార్, గంగజమున**



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉద్యోగుల సమస్యలపై సంఘటితంగా పోరాడి హక్కుల సాధనకు కృషి చేద్దామని నిజామాబాద్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. టిఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్.ఎం. హుస్సేని ఆదేశానుసారం టీఎన్జీవో భీమ్గల్ యూనిట్ ఆధ్వర్యంలో యూనిట్ అధ్యక్షుడు రాజశేఖర్, యూనిట్ కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన టీఎన్జీవో జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసిన టీఎన్జీవో భీమ్గల్ యూనిట్ అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై, ఇతరత్రా విషయాలపై తీర్మానాలు చేశారు.అనంతరం ఇటీవలే సాధారణ బదిలీల్లో ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లినందున ఖాళీలు ఏర్పడ్డ అధ్యక్ష కార్యదర్శులు ఇతరత్రా పదవులకు గాను భీమ్గల్ యూనిట్ నూతన అధ్యక్షునిగా బొంపల్లి సృజన్ కుమార్ (ఎంప్లాయ్మెంట్,ట్రైనింగ్ శాఖ), యూనిట్ కార్యదర్శిగా ఎనుగందుల గంగాజమున (పంచాయతీరాజ్ శాఖ),సహాధ్యక్షులుగా కుంట శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా నరేష్,రవి కో ఆప్షన్ పద్ధతిలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా కోఆప్షన్ పద్ధతిన ఎన్నుకోబడిన అధ్యక్ష యూనిట్ అధ్యక్ష కార్యదర్శులను జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సభ్యులందరూ ఏకవాక్య తీర్మానంతో యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులను కో ఆప్షన్ పద్ధతిన ఎన్నికకు సహకరించినందుకు ప్రతి సభ్యుడికి పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులందరూ సమన్వయంతో సంఘటితంగా ఉద్యోగుల సమస్యలపై పోరాడి హక్కుల సాధన కొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్,సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షుడు గైని గంగారం,కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఎస్.దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్,భీమ్గల్ యూనిట్ కార్యవర్గ సభ్యులు సమావేశాన్ని విజయవంతం చేశారు.

## పేద మధ్య తరగతి ప్రజల సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కరించాలని డి.ఎస్.పి (ధర్మ సమాజ్ పార్టీ) నాయకులు ప్రేమ్ మహారాజ్ ఆధ్వర్యంలో, మాక్లూర్మండల కార్యాలయం ముందు, రిలే నిరాహార దీక్షలు చెప్పటారు. పేద, మధ్యతరగతి వర్గాలైన ఎస్టీ,ఎస్సీ, బీసీ, వర్గాలకు, విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ,సాధనకై, ఈ రిలే నిరాహార దీక్షలు చేయట్టామని ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర నాయకులు తెలిపారు. గత నెల రోజుల నుండి ప్రభుత్వం ముందు,పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్యా, నాణ్యమైన ఉచిత వైద్యం, ప్రజలకు వారి వారి అర్హతలను బట్టిఉపాధి అందించాలని, అర్హులైన వారందరికీ సాగునీటితో ఎకరం భూమి, అర్హులైన వారందరికీ రెండు వందలగజాల భూమిలో నాలుగు గాజుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని, జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందించిన, ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని, త్వరలోనే ప్రభుత్వము స్పంధించకపోతే ఈనెల 16 తారీకున రాష్ట్రముంతటా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని తెలియజేశారు. రాష్ట్ర నాయకులు ప్రేమ్ మహారాజ్ తోపాటు మాక్లూర్ మండల ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు కిషన్ మహారాజ్, జిల్లా నాయకులు రమేష్ మహారాజ్, మండల నాయకులు గంగాధర్, సుమన్, అనిల్, ధర్మరావు, పోశెట్టి, సురేష్,శంకర్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆన్లైన్ లింక్ క్లిక్ చేస్తే... 28వేలు లూటి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సైబర్ మోసగాళ్ల బారిన పడి రూ.28వేలు నష్టపోయాడు.పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..ఠాణాకలాన్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన క్రెడిట్ కార్డు డీయాక్టివేట్ కావడంతో గూగుల్లో బ్యాంక్ మెయిల్ ఐడీని సెర్చ్ చేసి యాక్టివేషన్ కోసం మెయిల్ పెట్టాడు.దీంతో వెంటనే ఓ లింక్తో కూడిన రిప్లయ్ వచ్చింది. ఆవ్యక్తి లింక్పై క్లిక్ చేయడంతో బ్యాంక్ ఖాతా నుంచి రూ.28వేలు డ్రా అయ్యాయని మెసేజ్ వచ్చింది. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించి ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## భారీగా తరలిస్తున్న ఆల్ఫ్రాజులం పట్టివేత..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మహారాష్ట్రలోని అహ్మద్ నగర్ నుండి బాన్సువాడ మీదుగా తరలిస్తున్న ఆల్ఫ్రాజులం మత్తు పదార్థాన్ని వర్ని వద్ద రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం పట్టుకున్నారు.ఆల్ఫ్రాజులం తరలిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నాలుగు కిలోల 33 గ్రాముల ఆల్ఫ్రాజులం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బోధన్ సర్కిల్ పరిధిలోని ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు వివరాలు వెల్లడించారు.ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమల హాసన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాలపై కట్టు దిట్టమైన నిఘాను ఏర్పాటు చేశామని అట్టి నిఘాలో భాగంగా మహారాష్ట్ర నుండి భారీగా ఆల్ఫాజులంను తరలిస్తున్నారని విశ్వస నీయమైన సమాచారం సిద్దిపేట్ ప్రాంతానికి చెందిన నరసింహులు గౌడ్, నవీన్ గౌడ్, మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా హేయ్మత్ నగర్ కి చెందిన యాదగిరి లు ముగ్గురు కలిసి ఆల్ఫ్రాజులంను మారుతి సుజుకి వాహనంలో బాన్సువాడ నుండి వర్ని మీదుగా బోధన్ వైపు తరలిస్తున్న వారిని పట్టుకున్నామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఆల్ఫ్రాజులం విలువ సుమారు 43 లక్షల 33 వేల విలువ ఉంటుందని తెలిపారు. మత్తు పదార్థాలు అమ్మడం, కొనుగోలు చేయడం నేరమని, ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. అమ్మిన,కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరొక బృందం తనిఖీలు చేపడుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో స్టేట్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఇన్స్పెక్టర్ పద్మ, ఇన్స్పెక్టట్ వెంకటేశ్వర్లు. సీఐ పవన్ గౌడ్ బృందం ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

**ద్విచక్ర వాహనాలకు కారు ఢీ..**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ డివిజన్ సాలూర మండలంలోని సాలూర క్యాంప్ గ్రామ శివారులోని బైపాస్ రోడ్డు వద్ద ఓ కారు రెండు బైకులను ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోధన్ వైపు నుంచి మహారాష్ట్ర వైపు వెళ్తున్న కారు సాలూర క్యాంపు బైపాస్ రోడ్డు సమీపంలో ఓ వ్యక్తికి చెందిన బైక్ ను వెనుక నుంచి ఢీ కొట్టింది. అనంతరం ఎదురుగా మహారాష్ట్ర నుంచి వస్తున్న మరో బైక్ ను కారు ఢీ కొట్టింది. దీంతో మహారాష్ట్రలోని బిలోలి తాలూకా దౌలాపూర్ గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పోలీసులు జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ మశ్చేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. భాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏమైంది..?**

**వడ్డెర సంఘం నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**రాష్ట్రంలో ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రుల పాలు**

**సంక్షేమ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల్లో వారి పిల్లల క్షేమం పట్ల భయాందోళన నెలకొంది**

**పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం**

**సారంగాపూర్ కస్తూర్బా పాఠశాల ఘటనపై ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చిన ఇతర హామీలను అమలను త్వరగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంపుపై బీసీ డెడికేటెడ్ కమిషన్ కు తెలంగాణ జాగృతి సంస్థ తరఫున నివేదిక సమర్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఏడాది గడిచినా ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో రూ. 50 కోట్లతో బీసీ ఐక్యత భవనాలను నిర్మిస్తామని ఇచ్చిన హామీల అమలు కనీస చర్య తీసుకోలేదని ఎండగట్టారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, దాన్ని అమలు చేయడంలో తాత్సారం చేయవద్దని సూచించారు. కులవృత్తుల వారికి ఈ ప్రభుత్వం కనీస మద్ధతునివ్వడం లేదని విమర్శించారు.సారంగాపూర్ కస్తూర్బా పాఠశాల ఘటనపై ఆవేదన వ్యక్తం చేసిన కవిత జగిత్యాల జిల్లా సారంగాపూర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారనే వార్త ఆందోళన కలిగించిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత తెలిపారు. ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవ్వడంతో సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో వారి పిల్లల క్షేమం పట్ల భయాందోళన నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనంగా మారిందని విమర్శించారు. విద్యా శాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఏడాది కాలంలో ఒక్కసారి కూడా సంక్షేమ పాఠశాలలకు వెళ్లి అక్కడి పరిస్థితులను, విద్యార్థుల సమస్యలను తెలుసుకోలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సంక్షేమ పాఠశాలలను సందర్శించాలన్నారు. వాటి పరిస్థితులపై సమీక్ష చేసి ఇలాంటి పరిస్థితుల్లో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బసవమ్మకు పలువురు నివాళి..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగిలిగొండ గ్రామంలో గడ్డం బసవమ్మ (98) మరణించినారు. అమెకు నివాళులు అర్పించిన మండల నాయకులు , గ్రామ పెద్దలు, పెంట్యాల పుల్లయ్య, ఏపూరి రవీంద్రబాబు ,గడ్డం శ్రీనుగ, కొప్పుల వీరయ్య, చాట్ల సురేష్, చట్ల భగవాన్,కొంగర రామారావు, గడ్డం పెద్దశ్రీను, గడ్డం రామారావు, మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘంలో జిల్లా బాధ్యులకు చోటు

**ఉపాధ్యక్షునిగా ఈగ సంజీవరెడ్డి,**

**ఈసి మెంబర్ గా లింగయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘంలో జిల్లా బాధ్యులకు చోటు లభించింది. ఇటీవల జరిగిన రాష్ట్ర సంఘం ఎన్నికల్లో జిల్లా సంఘం అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి రాష్ట్ర సంఘానికి ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలను బుధవారం ప్రకటించారు. ఎన్నికలు జరిగిన తర్వాత కోర్టు ఆదేశానుసారం ఎన్నికల ఫలితాలను నిలిపి వేశారు. కోర్టు ఆదేశానుసారం బుధవారం ఓట్లు లెక్కింపు జరుపగా మాజీ పార్లమెంట్ సభ్యుడు జితేందర్ రెడ్డి ప్యానల్ ఘన విజయం సాధించింది. ఈ ప్యానల్లో నిజామాబాదు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యునిగా అంద్యాల లింగయ్య ఎన్నికయ్యారు. జిల్లాకు చెందిన ఇద్దరు ఏకగ్రీవంగా రాష్ట్ర ఒలంపిక్ సంఘంలో ఎన్నిక కావడం పట్ల జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సంఘం జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024


# నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

## ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత

## మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. రామగుండం కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, మంచిర్యాల ఏసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆదేశాల మేరకు బుధవారం దేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపల్లి గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి,స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. గ్రామంలో మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన, రవాణా చేసిన తమకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈసందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 43 ద్విచక్ర వాహనాలు, 03 ఆటోలను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా గుడుంబా అమ్ముతున్న వ్యక్తి నుండి 2 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు, 40మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజా మార్గం

## డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

## అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాజీ మార్గమే రాజా మార్గమని కక్షలు, కార్పాణ్యాలతో ఏమి సాధించలేమని, రాజీ పడితే ఇద్దరు గెలిచినట్టేనని, లోక్ అదాలత్ తో ఇరు వర్గాల కక్షిదారులు అంగీకారంతో సత్వర పరిష్కారం పొంద వచ్చునని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్,ఐపిఎస్,ఐజి బుధవారం ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 14న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ తో సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో,వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని, కోర్టుల చుట్టూ తిరుగుతూ,సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని తెలిపారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి,ఇరువర్గాల వారిని పిలిపించి,కౌన్సిలింగ్ నిర్వహించి,రాజీ పడేటట్లు కల్పించాలని సూచించారు.లోక్ అదాలత్తో బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# రాష్ట్ర ఒలంపిక్ సంఘం కార్యదర్శిని సన్మానించిన విజయ్ కాంత్ రావు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పి. మల్లారెడ్డిని హైదరాబాద్ ఒలంపిక్ సంఘంలో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సైక్లింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డి ఒలంపిక్ సంఘం కార్యదర్శిగా ఎన్నికైనందుకు సైక్లింగ్ సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపినారు. మల్లారెడ్డి రాష్ట్ర సైక్లింగ్ సంఘ అధ్యక్షునిగా ప్రస్తుతం కొనసాగుచున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒలింపిక్ సంఘ మాజీ కార్యదర్శి జగదీష్ యాదవ్, సాఫ్ట్ బాల్ రాష్ట్ర కార్యదర్శి శోభన్ బాబు, మనోహర్ కుమార్, రంగా రెడ్డి జిల్లా సైక్లింగ్ సంఘ కార్యదర్శి రమేశ్ పాల్గొన్నారు.

# జిల్లా బేస్ బాల్ జట్టును ప్రథమ స్థానంలో నిలపాలి

## జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

రాష్ట్రస్థాయిలో జరిగే బేస్బాల్ టోర్నమెంట్లో జిల్లా జట్టును అగ్రస్థానంలో నిలపాలని అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ లో జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల క్రీడామైదానంలో నిజామాబాద్ జిల్లా సీనియర్ పురుషుల బేస్ బాల్ జట్టు ఎంపికను జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి ప్రారంభించినట్లు జిల్లా బేస్ బాల్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పోటీలలో జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులలు ఈనెల 13 నుంచి 15 వరకు మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర బేస్ బాల్ పురుషుల ఛాంపియన్ షిప్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, వ్యాయమ ఉపాధ్యాయుడు కొటలా సంజీవ్, కోచ్ నరేష్ పాల్గొన్నారు.

# కరెంటు స్తంభాల ఎస్టిమేషన్కు

## కొలతలు తీసిన సిబ్బంది..



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క సిఫార్సు మేరకు గతంలో చేసిన విజ్ఞప్తిని మరియు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీతంపేట వాటర్ ట్యాంక్ నుండి ఎన్ ఎస్ పికాలువ వరకు మరియు సీతంపేట గ్రామపంచాయతీ ఆఫీస్ నుండి ముస్లిం ఖబర్ స్థాన్ (స్మశాన వాటిక )వరకు కరెంటు స్తంభాల ఎస్టిమేషన్కు సంబంధించిన కొలతలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు,పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు ఆవుల లింగయ్య,షేక్ నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఊర చెరువు బఫర్ జోన్లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని ఊరు మందమర్రి చెరువుకు సంబంధించిన బఫర్ జోన్ లో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి నయీం డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల తహశీల్దార్ సతీష్, ఇరిగేషన్ ఏఈ లకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నయీం మాట్లాడుతూ, ఊరు మందమర్రి చెరువు ప్రాంతానికి సంబంధించిన బఫర్ జోన్ లో తవక్కల్ పాఠశాల బహుళ అంతస్థుల నిర్మాణాలు, అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా కట్టారని, ఇదే విధంగా ఇతర నిర్మాణాలు బఫర్ జోన్ లోపల అక్రమంగా జరిగాయని తెలిపారు. వర్షాకాలంలో మొదలైన సర్వే ఇప్పటి వరకు సైతం జరగకుండా, అధికారులు ఆలస్యం చేస్తూ వస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమే అధికారులను సంప్రదిస్తే సర్వే జరుగుతుందని సమాధానం చెబుతున్నారని, సర్వే మొదలై కొన్ని నెలలు కావస్తున్న నేటికీ సర్వే పూర్తి కాకపోవడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అధికారులకే తెలియాలన్నారు. ఈవిషయమై ఉన్న స్థానిక అధికారుల మీద, ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా ఊరు మందమర్రికి సంబంధించిన సర్వే త్వరగా జరపాలని, బఫర్ జోన్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని, దీనికి అనుమతులు ఇచ్చిన అధికారులపై సైతం శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మంచిర్యాలలో వందే భారత్ రైలును నిలుపుదల చేయాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల రైల్వే స్టేషన్ లో సికింద్రాబాద్- నాగ్ పూర్ మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును నిలుపుదల చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి కోరారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నివేదిక మేరకు సౌత్ సెంట్రల్ రైల్వేలో ఆదాయ పరంగా మంచిర్యాల రైల్వే స్టేషన్ నాన్ సుబర్బన్ గ్రేడ్ రైల్వే స్టేషన్ (ఎన్ఎస్జి 4) జాబితాలో 30వ స్థానంలో ఉందని, అత్యధిక ఆదాయం ఉన్న మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత రైలు నిలుపుదల చేయడం లేదని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క రైల్వే స్టేషన్ లో సైతం వందే భారత్ హాల్టింగ్ లేదని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. రామగుండం, మంచిర్యాల రైల్వేస్టేషన్ మధ్య దూరం తక్కువ ఉందని మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత రైలు నిలుపడం లేదని, మరి అదే చంద్రపూర్,బల్లార్ష మధ్య తక్కువ దూరం ఉన్న రెండు స్టేషన్లలో రైలు హాల్టింగ్ సదుపాయం ఉందని వివరించారు.మంచిర్యాల రైల్వే స్టేషన్ నుండి నిత్యం అనేక మంది వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు, హైదరాబాద్, నాగ్ పూర్ కు వెళ్తుంటారని, మంచిర్యాల రైల్వే స్టేషన్ లో రైలు నిలిపితే రైల్వే సంస్థకు అధిక ఆదాయం రావడంతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని సంబధిత రైల్వే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు హాల్టింగ్ కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్,రవీందర్ రావు,బెల్లంకొండ మురళీధర్,జయ రామరావులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం





## షీ టీం ఎస్ఐ వి హేమ


టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం ఎస్ఐ వి హేమ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పల్లవి మోడల్ పాఠశాలలో విద్యార్థులకు షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎస్ఐ హేమ మాట్లాడుతూ, పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, మహిళలు ఎదైనా సమస్య వస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచార అందజేయడంతో ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరీ ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలంటే షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని, అదేవిధంగా అత్యవసర సమయంలో డల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు కానిస్టేబుల్ శ్రావణ్ కుమార్, సతీష్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లికా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కరాటే మాస్టర్ లు పాల్గొన్నారు.

# ఆగని బాల్యవివాహాలు..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలో బాల్య వివాహాలు ఆగటం లేదు. నెల రోజుల్లోనే మండలంలో రెండు బాల్య వివాహాలు జరగడం కలకాలం రేపింది. గ్రామస్థాయిలో అధికారుల లో పం కనిపిస్తుంది. చించోలి గ్రామానికి చెందిన యువకుడు మిర్జాపూర్ గ్రామానికి చెందిన మైనర్ అమ్మాయి కుటుంబ సభ్యులు వివాహం చేయడానికి సిద్ధమవుగా ఐసిడిఎస్ అధికారులు అడ్డుకున్నారు. సిడిపిఓ సౌభాగ్య, సూపర్వైజర్ సుమలత, ఐసిడిఎస్ మీనా అంగన్వాడీ టీచర్ కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024


# పాఠశాలల్లో గీత బోధన చేయాలి

## శివాజీ సేవా సమితి అధ్యక్షుడు లక్ష్మణ్ రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ప్రతి విద్యాలయంలో భగవద్గీత బోధన తప్పనిసరి చేయాలని ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఏం. లక్ష్మణ్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సూర్యనగర్ లోగల ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం భగవద్గీత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మణ్ రావు హాజరై, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇంటింటా గీత పఠనం అలవర్చుకోవాలని కోరారు. గీత సారం ఆకళింపు చేసుకుంటే, జీవితంలో బాధలే ఉండవన్నారు. సనాతన ధర్మ రక్షణకు, ఇంటింటా గీత బోధన జరగాలని ఆకాంక్షించారు. ఆదిత్య పాఠశాల విద్యార్థుల గీత జిజ్ఞాసను చూసి, ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమ భారతీయ పౌరులుగా ఎదగాలని మార్గ నిర్దేశం చేశారు.కార్యక్రమంలో ఆదిత్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ.గీత శ్లోకాల పఠనంతో విలువలు జీవన పెరుగుతాయన్నారు. విలువలతో కూడిన విద్య అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాణాకలాన్‌లో ప్రారంభమైన గీతాయజ్ఞ పారాయణం



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



దత్తాత్రేయ జయంతి వేడుకలు ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలోని మాణిక్ ప్రభు మఠం లో మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఈమేరకు బుధవారం మాణిక్ ప్రభు మఠంలో గీతా పారాయణం, యజ్ఞం నిర్వహించారు. ప్రతి సంవత్సరం పౌర్ణమికి ఐదు రోజుల ముందు నుండి గీత పారాయణం,గీతయజ్ఞం నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు నాలుగు అధ్యాయాలు భగవద్గీత దత్త పౌర్ణమివరకు వరకు కొనసాగానున్నాయని నిర్వాహ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్ద నారాయణ, మురళీధర్, గంగాధర్ గౌడ్, సూర కిరణ్, గింటే శ్రీనివాస్, కమలాకర్ రెడ్డి, ఆకుల గోపి, కృష్ణ, బొబ్బిలి నవీన్,మెర్గు సంతోషం తదితరులు పాల్గొన్నారు.

## కుమారుని పుట్టినరోజు సందర్భంగా క్రీడా దుస్తులు పంపిణీ చేసిన పీడి చిన్నయ్య



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లాలోని పల్లికొండ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న దండుగుల చిన్నయ్య కుమారుని పుట్టినరోజు సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తన సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేయడం గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.వి.అనురాధ,పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ. సుధాకర్ రెడ్డి క్రీడా దుస్తులు అందజేసిన ఫిజికల్ డైరెక్టర్ చిన్నయ్యను అభినందించారు.

## ఏఆర్పీ క్యాంప్ గణిత ఉపాధ్యాయునికి గణితరత్న అవార్డు..



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు సాయిలు గణితరత్న 2024 అవార్డు జిల్లాస్థాయి ఉత్తమ గణిత ఉపాధ్యాయ పురస్కారంకు ఎంపికయ్యారు.గణిత విద్యా బోధనలో ఉపాధ్యా యులకు ఆదర్శంగానూ..విద్యార్థులను అభివృద్ధి పథంలో నడిపించుట కొరకు తన కర్తవ్యంలో భాగంగా గణిత ల్యాబ్ను ఏర్పాటు చేసి జిల్లాకే తలమానికముగా నిలిచి గత 25 సంవత్సరాల నుంచి గణితంలో ఎన్నో ప్రయోగాలు,శిక్షణ కార్యక్రమాలు,కృత్యాధార బోధన కొనసాగిస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నందుకు ఈ సంవత్సరము గణితరత్న 2024 అవార్డు జిల్లాస్థాయి ఉత్తమ గణిత ఉపాధ్యాయ పురస్కారంను గురుకృప ఫౌండేషన్ నిజామాబాద్ చే ఈ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత్ రెడ్డి, రాజిరెడ్డి, తెలంగాణ గణితఫోరం కార్యవర్గం సభ్యులున్నారు.

## జర్నలిస్ట్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### నారాయణపురం మండల ప్రెస్ క్లబ్

**టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్**

సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నారాయణపురం మండల ప్రెస్ క్లబ్ కమిటీ వారు తెలిపారు.సంస్థాన్ నారాయణ పూర్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిజంలో ఇది ఒక చీకటి రోజు అని అభివర్ణించారు. ఇకముందు జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వంనిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రేవనపల్లి బుగ్గ రాములు, గజం శ్రవణ్ కుమార్,సింగం కృష్ణ,సోమనబోయిన కృష్ణ కుమార్,చిలువేరు జంగయ్య,చిలుకూరి శ్రీనివాస్, మహ్మద్ కైసర్,దువ్వ నవీన్,ఉష్కగుల గిరి తదితరులు పత్రిక విలేకరులు,పాల్గొన్నారు.



## అంతరిక్ష ప్రాజెక్టుల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



### అభినందించిన పట్టణ సీఐ శశిధర్ రెడ్డి

### పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతరిక్ష పరిశోధనలో తమ ప్రతిభతో మరోసారి చక్కని గుర్తింపు తెచ్చుకున్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన సమ



కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను పట్టణ సీఐ కే శశిధర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ ప్రశంసించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ, నాసా అనుబంధ నేషనల్ స్పేస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాజెక్టు కార్యక్రమానికి ఈ పాఠశాల విద్యార్థులు మూడు ప్రాజెక్టులను రూపొందించారని తెలిపారు. ఈ ప్రాజెక్టులు భూమి పై జీవించడం అసాధ్యమైన పరిస్థితుల్లో, అంతరిక్షంలో జీవన మార్గాలపై దృష్టి సారించి రూపొందించబడ్డాయని వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య,ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాజెక్టులు గుర్తింపు పొందే అవకాశం ఉందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ ఇలియాజ్ ,సి బ్యాచ్ ఇంచార్జ్ సంపత్,నాసా ఇంచార్జి నరేందర్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


## గణిత ప్రతిభా పరీక్షల్లో రాష్ట్ర స్థాయికి ఎడపల్లి విద్యార్థిని ఎంపిక...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

డిసెంబర్ 22న సంఖ్యాశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాదు లోని న్యూఅంబేద్కర్ భవన్లో జిల్లాస్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు.ఇందులో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఇందులో ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎంపికయ్యారు.మొదటి స్థానంలో టిజీఎమ్మెస్ ఆర్మూర్ కు చెందిన రతన్ వీర్, రెండవ స్థానంలో ఎడపల్లి గురుకుల పాఠశాలకు చెందిన శ్రీనిధి, టిజీఎమ్మెస్ రుద్రూర్ కు చెందిన హరికృష్ణలు ఎంపికయ్యారు.

## పుట్టపాక కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్**



యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాక గ్రామం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేయించడం జరిగింది. బండమీది దేవేందర్‌కు రూ.60000లు చెక్కు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి,జల్లా మార్కండేయ, పిట్ట కృష్ణ,దేప ప్రవీణ్ రెడ్డి, గజం సత్యనారాయణ, గజం నర్సింహా, కానుగుల యాదయ్య, దేప ప్రతాపరెడ్డి, సామల రాములు, పెంబళ్ల క్రిష్ణ, నడికుడి లింగయ్య, గంజి వెంకటేశ్వర్లు, గజం మధు, బొల్లెపల్లి లక్ష్మణ్, కొత్త విజయ్ కుమార్,గోపరాజు మల్లేష్, నక్క సుందర్, దోర్నాల నర్సింగ్, జోకు స్వామి, గాజుల వెంకటయ్య, దామర్ల వాసు, చిట్టిప్రోలు రమేష్, పిట్ట భాస్కర్, పగిడిమర్రి భావనఋషి, కానుగుల వెంకటేష్, పిట్ట సుధాకర్, రావిరాల సత్యనారాయణ, కర్నాటి ఉమా, గజం ప్రభు, సూరపల్లి హరిబాబు, బాతరాజు లక్ష్మణ్, గంజి కిషోర్, ఆందోజు కర్ణాకర్, బయ్య శేఖర్, కర్నాటి అరవింద్, తదితరులు పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో చెక్కు పంపిణి చేయడం జరిగినది.

## బాన్సువాడ ఏఎంసి నూతన చైర్మన్‌గా మంత్రి అంజవ్వ గణేష్

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా ఇబ్రహీంపేట్ కు చెందిన మంత్రి అంజవ్వ గణేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి అంజవ్వ ఇదివరకు ఎంపీటీసీగా పని చేశారు. వైస్ చైర్మన్ గా బాన్సువాడ మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ కాలేక్ తో పాటు డైరెక్టర్లను నియమించారు.

## సిద్దాపూర్ తండాలో విగ్రహాల ఊరేగింపు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సిద్దాపూర్ తండాలో నూతన శివాలయం ప్రారంభో త్సవం సందర్భంగా బుధవారం గ్రామంలో దేవత మూర్తులను గ్రామస్తులు కలశాలతో ఊరే గింపు చేపట్టారు. ఆలయం వద్ద వేద పండితులు దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించారు.గురువారం ఆలయ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**



మండలంలో అక్రమంగా నిలువచేసిన 5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా మండల తహశీల్దార్ సతీష్, ఆర్ఐ గణపతి మాట్లాడుతూ, పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని మండల ప్రత్యేక అధికారి అనిత, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, మండల తహశీల్దార్ సతీష్, మండల విద్యాధికారి శ్రీనివాస్ లు సూచించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక నిమిత్తం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం విద్యార్థులకు కోకో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సిఎం క్రీడా పోటీలు బుధవారం, గురువారం రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఆటలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కాగా ఈ సందర్భంగా నిర్వహించిన కోకో పోటీల్లో పొన్నారం జట్టు మండల స్థాయి పోటీలో గెలుపొంది, జిల్లాస్థాయిలో జరగబోయే సీఎం కప్ క్రీడల పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటిలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 12-12-2024


## తైవాన్ చుట్టూ చైనా బలగాల మోహరం

**బీజింగ్ :** తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెరిగింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించింది. దీంతో తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలు పెరిగాయి. తాజాగా చైనా తన మోహరింపులపై బుధవారం స్పందించింది. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పింది. వేర్పాటువాద కార్యకలాపాలను ఏమాత్రం సహించమని పేర్కొంది. చైనా లోని తైవాన్ అఫైర్స్ ఆఫీస్ విభాగం ప్రతినిధి ఝుఫెంగ్లియాన్ మాట్లాడుతూ.. " తైవాన్ వేర్పాటువాదులు బాహ్యశక్తులతో కుమ్మక్కు అయ్యే చర్యలపై బీజింగ్ అత్యంత అప్రమత్తంగా ఉంది. మా దృష్టిలోకి రానిది ఏదీ జరగనీయం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి తైవాన్ జలసంధిలో సుస్థిరత నెలకొల్పడానికి అన్ని చర్యలు తీసుకొంటాం" అన్నారు. మరోవైపు ఈ మోహరింపులు ఎందుకోసమనే అంశంపై పీఎల్ఏ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇటీవల తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించారు. ఈ చర్యలు బీజింగ్‌కు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలు పెట్టింది. దీనిపై తైవాన్ సీనియర్ అధికారి ఒకరు ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ అమెరికాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కార్యవర్గానికి ఓ రాజకీయ సందేశం పంపడం కోసం బీజింగ్ ఇలా చేస్తోందని అభిప్రాయపడ్డారు. దాదాపు 70 రోజుల పాటు చైనా సైన్యం ప్లానింగ్ చేసి ఆమేరకు తాజాగా మోహరింపులు చేపట్టిందని తైవాన్ మిలిటరీ అంచనా వేసింది. ఇప్పటికే తైవాన్ అధ్యక్షుడు లాయ్ ప్రభుత్వం తమ దేశంపై బీజింగ్ సార్వభౌమ హక్కులను కొట్టిపారేసింది. మంగళవారం తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ స్పందిస్తూ గత మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో బీజింగ్ తన నౌకాదళాన్ని మోహరించిందని వెల్లడించింది.

## సైబర్ నేరాలు, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేసాయిపేట్ గ్రామంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం బాన్సువాడ. స్వచ్ఛంద సేవా సంస్థ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫరెషన్ (ఎస్ ఎస్ టి )వారి సంయుక్త ఆధ్వర్యంలో పొదుపు ఏ విధంగా చేసుకోవాలిబ్యాంకుల పైన, బ్యాంకు లలో అందించే సేవల గురించి,అవగాహన,సైబర్ నేరాలపైనఅవగాహన,జాగ్రత్తలు,ఏటీఎంవాడడంవల్లఉపయోగాలు, డిజిటల్ పేమెంట్స్, భీమా పథకాలు పి ఎం ఎస్ బి వై, పి ఎం జె ఐ బి వై పైన అలాగే ఆపే సుకన్య సమృద్ధి యోజన పథకాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డి ఎల్ పి ఓ ఎంపీడీవో బషీరుద్దీన్ కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ స్వాతి తో పాటు కౌన్సిలర్స్ బాలకృష్ణ, పర్వయ్య, అనుదీప్, ప్రజలు, పాల్గొనడం జరిగింది.

## గజ్జలమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గే..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో బుధవారం వర్ని మండలం తగిలేపల్లి గ్రామంలో జరుగుతున్న గజ్జలమ్మ ఆలయ వార్షికోత్సవ జాతర మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆలయ కమిటీతో కలిసి అమ్మవారి ఆశీర్వాదం అందుకున్న తర్వాత ఆలయం ముందు షెడ్డు ఏర్పాటు కొరకు మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎక్స్ ఎంపి టి సి దావుగారి డాకయ్య, రాజాసింగ్,రమేష్, సంతోష్, పబ్బా శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయంలో సీఎం కప్ క్రీడా పోటీలు..

### విజేతలకు బహుమతులు ప్రధానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాం సాగర్ మండల కేంద్రంలోని జవహర్ లాల్ నవోదయ విద్యాలయంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిట్లం ఏఎంసి చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడలను నేర్చుకోవడం వలన మండల స్థాయి నుంచి డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని మంచి భవిష్య త్తును పొందవచ్చు అని తెలిపారు. తదుపరి క్రీడల్లో విజయం పొందిన టీములకు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆలే మల్లికార్జున్, మహమ్మద్ నగర్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సీఎం కప్ మండల కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, ఎస్సై శివకుమార్ పాల్గొనడం జరిగింది.

# నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి

### కలెక్టర్లకు మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి దిశానిర్దేశం

### గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం చేపట్టిన ఇంటింటి సర్వే, హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల పెంపు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దశల వారీగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. తొలివిడతగా ప్రస్తుతం రాష్ట్రంలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలలో సర్వే ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో స్థానికంగా ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా, సర్వేకు వినియోగిస్తున్న మొబైల్ యాప్ లో ఇంకనూ ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందా..? అని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క దరఖాస్తుదారుడు మినహాయించబడకుండా ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరగాలని, 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, ఐదుగురు సర్వేయర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించి మొబైల్ యాప్ వినియోగం, ప్రభుత్వ మార్గదర్శకాలపై పరిపూర్ణమైన అవగాహన కోసం జిల్లా, మండల స్థాయిలలో శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శించి సర్వే జరిపేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, గడువులోపు పూర్తి చేయాలన్నారు. సర్వేకు వెళ్ళడానికి కనీసం ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా ఎక్కడికక్కడ ఇందిరమ్మ కమిటీలను సైతం సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎక్కడైనా కమిటీలు లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హాస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని, వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.ఇందిర ఇళ్ల కోసం 3.20 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి.. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ., నిజామాబాద్ జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 3.20 కుటుంబాలు దరఖాస్తులు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. తదనుగుణంగా ఇప్పటికే జిల్లాలో 680 మంది సర్వేయర్లను ఏర్పాటు చేసి, 5800 కుటుంబాల వివరాలను సర్వే ద్వారా సేకరించడం పూర్తయ్యిందని వివరించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలోని జక్రాన్పల్లి మండలం మాదాపూర్, ఆర్మూర్ మున్సిపాలిటీలో ఒక వార్డులో ప్రయోగాత్మకంగా సర్వే కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ పరిధిలో సర్వేయర్లను అదనంగా నియమించి, నిర్దిష్ట గడువులోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని, సర్వే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కాగా, మొబైల్ యాప్ లో ఫోటోలను పీడీఎఫ్ మోడ్ లో అప్లోడ్ చేయడానికి కొంత ఎక్కువ సమయం పడుతున్నందున దానిని జె.పీ.ఈ.జీ మోడ్ లో మార్చితే బాగుంటుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించగా, ఈ మేరకు మొబైల్ ఆప్ అప్లికేషన్లో మార్పులు చేయిస్తామని మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు. గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ ఈసారి అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు. ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాల్ లో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. పరీక్షా ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరిస్తూ, ఈ నెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్ -2 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో మొత్తం 19854 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, 63 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నడుమ పకడ్బందీగా పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రక్రియ కూడా దాదాపుగా పూర్తయ్యిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


## మిర్చి పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలోని మిర్చి తోటలను బుధవారం మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్,మధిర ఉద్యాన శాఖ అధికారి,విష్ణు పరిశీలించారు.ఈ క్షేత్ర సందర్శనలో పాపినేని వెంకట్రావు,సాధినేని ప్రసాద్ కంచర్ల జయరాజ్ మిర్చి తోటలను పరిశీలించి నివేదికను పై అధికారులకు పంపించడం జరిగింది.శాస్త్రవేత్తల ద్వారా మరో దఫా క్షేత్ర పరిశీలన చేస్తాం అని వ్యవసాయ అధికారి ఉద్యాన అధికారి రైతులకు తెలియజేశారు. అధికారులు వెంట గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మోహన్ బాబుపై చర్య తీసుకోవాలని తహసిల్దార్‌కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

సినీ నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని కోరుతూ టియు డబ్ల్యూ ( ఐజేయు) పిలుపుమేరకు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మండల తాహాసిల్దార్ హరి ప్రసాద్ కు వినతిపత్రం అందజేసిన తిరుమలగిరి మండలం జర్నలిస్టులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్ బాబు కుటుంబంలో జరుగుతున్న ఘర్షణ విషయమై న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్టులపై మోహన్ బాబు తో పాటు అతని అనుచరులు దాడి చేయడం ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటన్నారు. సినిమా విద్య రంగంలో కొనసాగుతున్న వారు ఈ సంఘటనకు పాల్పడడం తగదని వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తిరుమలగిరి మండలంలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు బి వెంకటేశ్వర్లు, ఎండి రెహమాన్, చాంద్ పాషా కొమ్ము ప్రవీణ్, రాములు నాయక్, గూడ నాగరాజు, పోతరాజు మల్లేష్, లింగాల సురేష్,పోతరాజు కృష్ణ తదితరులు.

## కాంగ్రెస్ అబద్ధాల గారడి, 6 గ్యారెంటీలు 66 మోసాలు..

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



గత ఎన్నికల సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి బహిరంగ సభ మండల కేంద్రంలో 12వ తారీకు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. మాజీ శాసన సభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్య రెడ్డి హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్నటువంటి బిజెపి నియోజకవర్గ మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## హైకోర్టును ఆశ్రయించిన హీరో అల్లు అర్జున్

హీరో అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 4న సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందారు. ఈ ఘటనతో ఆయనతో పాటు థియేటర్ యాజమాన్యంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 4న పుష్ప-2 బెనిఫిట్ షోను చూసేందుకు వచ్చిన అభిమానులతో ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద రాత్రి తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఓ మహిళ మరణించారు. బెనిఫిట్ షో కోసం హీరో అల్లు అర్జున్ రావడంతో తమ స్టార్ హీరోను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో అక్కడ ఒక్కసారిగా తొక్కిసలాట చోటుచేసుకోవడంతో, పరిస్థితిని కట్టడి చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేసి అభిమానులను చెదరగొట్టారు. పోలీసులు ఒక్కసారిగా అందరిని చెదరగొట్టే సమయంలో తొక్కిసలాట జరగడంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి అనే మహిళతో పాటు ఆమె కుమారుడు కింద పడిపోయారు. జనాల కాళ్ల మధ్య నలిగిపోయారు. వారిద్దరికి తీవ్రగాయాలు కావడంతో సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే అక్కడ జనాలను క్లియర్ చేసి తల్లీకుమారులను పోలీసులు పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. దగ్గర్లో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందగా ఆమె కుమారుడి పరిస్థితి విషమంగా ఉండడంతో కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. సంధ్య థియేటర్‌కు అల్లు అర్జున్ వస్తున్నట్లు నిర్వాహకులు చెప్పకపోవడం, తగినంత మంది ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోకపోవడం దీనికి తోడు బన్నీ టీమ్ కూడా తమకు సమాచారం ఇవ్వలేదని హీరో అల్లు అర్జున్, థియేటర్ యాజమాన్యంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా అతను తనపై కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు.

కోర్టును ఆశ్రయించిన సంధ్య థియేటర్ ఓనర్ : సంధ్య థియేటర్ యజమాని రేణుకా దేవీ బుధవారం హైకోర్టులో పిటిషన్ వేశారు. రేవతి మృతికి తమకు సంబంధం లేదని పిటిషన్‌లో

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
12-12-2024

6

# జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుని అరెస్ట్ చేసి శిక్షించాలి

**సినీ నటుడు మోహన్ బాబు దాడికి నిరసనగా కేపిహెచ్‌బి పిఎస్‌లో పిర్యాదు...**

**మేడ్చల్ జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు గడ్డమీది బాలరాజు**

**మీడియాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తీసుకురావాలి..**

**ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏం ఏ కరీమ్ , ప్రధాన కార్యదర్శి రంజిత్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సినీ నటుడు మోహన్ బాబు దాడి ని ఖండిస్తూ విలేకరులందరూ కె.పి.హెచ్.బి ఒకటో రోడ్డు లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మీడియా స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా సినీ నటుడు మోహన్ బాబు వ్యవహరించాడని అన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయనపై అత్యాయత్నం కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియాపై తరచుగా జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మీడియాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏం ఏ కరీమ్ , ప్రధాన కార్యదర్శి రంజిత్ ఎడ్ల , జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యా రెడ్డి, లక్ష్మణ్, హరిబాబు, శశిధర్ పంతులు, శ్రీధర్, హరి, క్రాంతి కుమార్, విష్ణు, సతీష్ నాయుడు, ప్రవీణ్, ఆనంద్ రావు, చంద్రకాంత్, శ్రావణ్, పవన్ , మారుతి , హరి కృష్ణ, సముద్రాల కిరణ్, రాము,ధనుంజయ్ చారి, శ్యామ్ సుందర్, సత్యా, షబ్బీర్ అలీ, నాగరాజు, రెహమాన్, బలరాం, కుత్బుల్లాపూర్ కార్యదర్శి సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు: నిరసన కార్యక్రమంలో భాగంగా కే.పి.హెచ్.బి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వరరావుకి పిర్యాదు చేసారు. విలేకర్ల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు..

# కెపిహెచ్‌బి డివిజన్‌లో ఎటర్నల్ హామ్స్ ఇన్ ఫ్రా అండ్ రియాలిటీ ప్రారంభోత్సవం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనాలతో దూసుకుపోతున్న ఎటర్నల్ హెూమ్స్ ఇన్రా్ఫ అండ్ రియాలిటీ .. సీఈవో శ్రీ హర్ష పాశం,**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనాలతో దూసుకుపోతున్న ఎటర్నల్ హెూమ్స్ ఇన్రా్ఫ అండ్ రియాలిటీ ప్రధాన కార్యాలయాన్ని కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ 5వ పేస్ లో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో పదేళ్ల కాలంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు సాధించిన ఎటర్నల్ గ్రూప్ సిఈఓ శ్రీహర్ష పాశం అభినందనీయులని ప్రశంసించారు. వినియోగదారుని భగవంతునిలా భావించి సేవలందించాలని చెప్పిన గాంధీజీ మాటలను అనుసరించి, అంకితభావం, చిత్తశుద్ధి సరైన సమయం పాలనతో రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతున్న ఎటర్నల్ హెూమ్స్ ఇన్రా్ఫ అండ్ రియాల్టీ సీఈఓ, ఆయన టీం ను అభినందించకుండా ఉండలేమని. వీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి రియల్ ఎస్టేట్ రంగంలో రారాజుగా వెలుగొందాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షను వెలిబుచ్చారు. ఉన్నత చదువులు చదివి, విదేశాలలో అత్యున్నత స్థాయి ఉద్యోగాలను వదులుకొని నాణ్యత భద్రత ప్రమాణాల విషయంలో రాజీలేని బిజినెస్ నిర్వహిస్తున్న ఎటర్నల్ హెూమ్స్ ఇన్రా్ఫ గ్రూప్ ఫౌండర్ సీఈవో శ్రీ హర్ష పాశం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గండే సందీప్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ పోరండ్ల శ్రీనివాస్, లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, చిక్కం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల బాధితులపై కేసులు ఎత్తివేసి భేషరతుగా విడుదల చేయాలి...

**సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లగచర్ల సంఘీభావ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



లగచర్ల బాధితుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు జర్నలిస్టులు విద్యార్థి సంఘాల నాయకులు మహిళా సంఘాల నాయకులు బాధితులు మాట్లాడుతూ వెంటనే లగచర్లలో అమాయక ప్రజలపై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల పోరాట అనంతరం అక్కడ ఫార్మా కంపెనీలు నెలకొల్పబోమన్న ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సర్కారు మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ నెలకొల్పుతామని అనడం, మళ్ళీ భూమి సేకరణకు నోటిఫికేషన్ జారీ చేయడం ముమ్మాటికీ మ ప్రజలను మోసం చేయడమే అవుతుందని,ఈ చర్యలు మానుకోవాలని ముక్తకంఠంతో ఖండించారు.తెలంగాణ రాష్ట్రంలో నేవీ రాడార్, ఇథనాల్ కంపెనీల పేరుతోనే ఫార్మా కంపెనీల పేరుతో ప్రజలను వారి భూములనుండి నుండి గెంటివేస్తూ నిర్వాసితులు చేయాలనే కుట్ర జరుగుతోందని,వెంటనే ప్రజల పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాలి అన్నారు.దుద్యాల మండలంలోని ఆయా గ్రామాలలో పోలీసుల అణచివేత ఆపాలని,తక్షణమే రైతుల మీద కేసులు ఎత్తివేయాలని,ఈ అసెంబ్లీ సమావేశాలలో లగచర్ల పోరాట సంఘీభావ కమిటీ బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మెమోరండం ద్వారా రాష్ట్ర ప్రజలు ఆకాంక్షలు నివేదిస్తామని, రాష్ట్ర స్థాయిలో సంఘీభావ వేదిక ఏర్పాటు, ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించేందుకు తీర్మానించారు. ఈ కార్యక్రమం లో శ్రామిక మార్గం ఎడిటర్ మోహన్ బైరాగి, జి 6 ఎం డి కే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మాజీ నాయకులు బక్క జడ్సన్, ఐఏఫ్ టి యూ రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్, న్యూ డెమోక్రసీ జ్యూన్సీ, పి ఓ డబ్ల్యూ సరళ, సజయ,పి డి ఎస్ ఎఫ్ ఆవుల నాగరాజు, సిపిఐ మాస్ లైన్ ఎస్ ఎల్ పద్మ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు..

# సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలి

**మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్



హైదరాబాద్ లో తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను సచివాలయంలోని ఆమె కార్యాల యంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం - 2005 కమిషనర్లను నియమించాలని బుదవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వడంలేదని, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీలో సౌత్ జోన్ వాలీబాల్ మహిళల జట్టు ఎంపిక..

**ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ప్రొఫెసర్ యన్‌యస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జె ఎన్ టి యూ హెచ్ యూనివర్సిటీలో సౌత్ జోన్ వాలీబాల్ ఇంటర్ యూనివర్సిటీ మహిళ ల జట్టును ఎంపిక చేయడం జరిగింది.ఈ సెలక్షన్ సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ యన్ యస్ దిలీప్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు తమిళనాడులోని జెప్పియర్ యూనివర్సిటీలో జనవరి 7వ తేదీ నుండి 11 వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ ఛాంపియన్షిప్లో పాల్గొన నున్నట్లు ప్రొఫెసర్ దిలీప్ తెలిపారు. వాలీబాల్ జట్టు ఎంపిక ప్రక్రియలో విక్టరీ ప్లేగ్రౌండ్ వాలీబాల్ చీఫ్ కోచ్ గా (ఎన్ ఎస్ఐ) గౌరా వినోద్ వ్యవహరించడం జరిగింది జరిగింది. వివిధ కళాశాలల నుండి దాదాపుగా 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆహారం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : ఎమ్మెల్యే కృష్ణారావు

**కెపిహెచ్‌బి డివిజన్‌లో తెలుగు అరోమాస్ రెస్టారెంట్ ప్రారంబించిన చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కెపిహెచ్‌బి డివిజన్‌లోని 9 వ ఫేస్ గోకుల్ రోడ్‌లో బాలకిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగు అరోమాస్ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆహారం విషయం లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఒకవేళ వినియోదరులు 500, ఆ పైన బిల్ చేస్తే 20 శాతం రాయితి ఉన్నట్లు అరోమాస్ రెస్టారెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మ్మ రెడ్డి, బిగ్ బాస్ ఫెమస్ అబయ్, రుతిక్, శశాంక్, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి మాత విగ్రహ ప్రతీష్టా

**మహెూత్సవానికి హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..**

**ఆపదల నుండి ఆదుకునే మాహాదేవి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాగ్‌అమీర్ లోని దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు యాదవుల కుల దైవం శ్రీ చౌడేశ్వరి మాత (మహా దేవి) విగ్రహ ప్రతిష్టా మహెూత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే మాహాదేవి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ గజానంద్, ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఓబీసీ అనే ప్రధాని మోడీ ఓబీసీలకు న్యాయం చేయకపోవడం విచారకరం

**రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న ఖాళీల భర్తీలో ఓబీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**కేసీఆర్ హయాంలో తమకు సముచిత గౌరవం లభించింది**

**దేశవ్యాప్తంగా కులగణనను వెంటనే చేపట్టాలి**

టైమ్స్ఆఫ్ వార్త-న్యూఢిల్లీ:




చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధన, రాజ్యాధికారమే ధ్యేయంగా, లక్ష్యంగా ఓబీసీలు మరింత సంఘటితమై ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బుధవారం ఓబీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్ లో జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎంపీ రవిచంద్ర హాజరయ్యారు. ఐఏఎస్ రిటైర్డ్ అధికారి చిరంజీవులు ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సదస్సుకు శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మధుకర్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ సుధాకర్ తదితరులు హాజరై ప్రసంగించారు. అంతకుముందు ఎంపీ రవిచంద్ర శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, డాక్టర్ చెరుకు సుధాకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఓబీసీ అయ్యి ఉండి కూడా అన్ని రంగాలలో మనకు అన్యాయమే జరుగుతుండడం తీవ్ర విచారకరమని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. మోడీ ప్రధాని పదవి చేపట్టి 11సంవత్సరాలు పూర్తైన కూడా కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం, చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించకపోవడం బాధాకరమన్నారు. జనాభాలో 60శాతానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా జనగణన త్వరలో మొదలు కానున్నందున, ఇందులో కులగణనను కూడా ఒక అంశంగా చేపట్టి అన్ని కులాల జనాభా మొత్తాన్ని తేల్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తద్వారా వచ్చే ఎన్నికల నుంచి చట్టసభలలో మహిళలతో పాటు ఓబీసీలకు రిజర్వేషన్స్ అమలవ్వడానికి వీలవుతుందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టకుండా, ఓబీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించకుండా మహిళా రిజర్వేషన్స్ అమలు పర్చడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళ, ఓబీసీ రిజర్వేషన్స్ అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ రాష్ట్రం ఏర్పాటైన మొదట్లోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీర్మానించి, కేంద్రానికి సిఫార్సు చేసిన విషయాన్ని ఎంపీ వద్దిరాజు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ మంత్రిమండలిలో ఏడాదిగా ఖాళీగా ఉన్న 6 స్థానాల భర్తీ సందర్భంగా బీసీలకు ప్రాధాన్యతనివ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో బీసీలకు సముచిత గౌరవం లభించిందని వివరించారు. మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగడం ద్వారా చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధించుకుందామని ఎంపీ రవిచంద్ర ఓబీసీలకు పిలుపునిచ్చారు. ఈ విధమైన సభలు, సమావేశాలు, సదస్సులు, చర్చాగోష్ఠల ద్వారా ఓబీసీల సంఘటిత శక్తిని దేశవ్యాప్తంగా చాటి చెబుదామన్నారు. ఈ సదస్సులో మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, మాజీ ఎమ్మెల్యే అనిల్, ఓబీసీ నాయకులు సిద్ధేశ్వర్, డీ.వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (12-12-2024)MAADKA_times of varha main (13-2).qxd 12/12/2024 5:53 AM Page 7



# ఎల్లారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధే ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నల్ల లింగారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మొగుళ్లపల్లి



భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో ఎల్లారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నల్ల లింగారెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయగా గ్రామంలో వాడవాడలా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ.10 లక్షల రూపాయల నిధులతో నాగదేవుని గుడి నిర్మాణానికి నిధులను మంజూరు చేయడంతో గుడి నిర్మాణ పనులు చక చకా సాగుతున్నాయని నల్ల లింగారెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో ఎల్లారెడ్డిపల్లి గ్రామాన్ని మరో గంగాదేవిపల్లిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సహకారంతో పని చేస్తానన్నారు.

# సీఎం కప్ క్రీడోత్సవాలలో పత్తిపాక విద్యార్థుల ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్త - వరంగల్

వరంగల్ ఉమ్మడి జిల్లాలో 10,11 తేదీలలో శాయంపేట మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీ మైదానంలో సీఎం కప్ 2024 ఛాంపియన్ షిప్ పోటీలలో పత్తిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యోగా పోటీలలో మండల ఛాంపియన్ గెలుచుకొని జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. స్థానిక ఎంపీడీవో ఫణి చందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో స్థానిక మండల పాఠశాల విద్యార్థులు, యువజనులు కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్, యోగా పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. యోగా పోటీలలో పత్తిపాక విద్యార్థులు జి.నవదీప్, సాయి, ప్రణయ్, సాల్మన్, జీ.వరుణ్, ఎస్.వరుణ్ మండల స్థాయి పోటీలలో ఛాంపియన్ గా నిలబడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విజయానికి కారణమైన పాఠశాల పిఈటి బొలిశెట్టి కమలాకర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మాధవి అభినందించారు. ఉపాధ్యాయులు రఘు, సోంబాబు, విజయ్, అనిత, విజయ, కిరణ్మయి, అభినందించారు. పిఎస్ హెచ్ఎం శ్రీనివాసు పాఠశాల కాంప్లెక్స్ అన్ని రంగాలలో దూసుకుపోతున్నందుకు ప్రత్యేకంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బిక్షపతి, గ్రామ కార్యదర్శి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

## ప్రహరీ గోడ నిర్మాణ దాత మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - వర్దన్నపేట

శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలోని అయ్యప్ప దేవాలయం చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం పనులు మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి బుధవారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో గల అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి లో భాగంగా సుమారు రూ.1.5లక్షల రూపాయలతో ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి సరఫరా పనులను మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి తన సొంత ఖర్చులతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆలయం పై భాగంలో దేవాలయ ప్లాస్టరింగ్ పనులు ఊట్ల సలేందర్ రెడ్డి చేపట్టినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న దేవాలయ పనులకు దాతల సహకారంతో పనులు పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా



టైమ్స్ ఆఫ్ వార్త - వర్దన్నపేట

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండాకు చెందిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంగోతు నాను తల్లి ఆంగోతు బిక్కి మంగళవారం సాయంత్రం మృతి చెందింది. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, మున్సిపాలిటీ చైర్ పర్సన్ అంగోతు అరుణతో కలిసి బుధవారం మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుమారుడు నాను ను పరామర్శించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కీమా నాయక్, భాషా నాయక్, రాజేష్, రాజేందర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



న్యూఢిల్లీ : లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే డివిజన్, బైపాస్ లైన్ అలైన్ మెంట్, ప్లాట్ ఫామ్ ల విస్తరణ తదితర అంశాలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో ప్రశ్నించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిచ్చారు.

### 1వ ప్రశ్న:ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ:

కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఆందోళనలు చేస్తూ డిమాండ్ చేస్తున్నారని, అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తూ 2014లో ఏపీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామీ ఇచ్చిందని, అయితే రైల్వే మంత్రిత్వ శాఖ నుండి వచ్చిన ఒక లేఖలో ఇప్పుడు కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్‌ను అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు పేర్కొంది. కాబట్టి, కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తారా లేదా అనే దానిపై రైల్వే శాఖ మంత్రి స్పష్టత ఇవ్వాలని కోరారు.

### రైల్వే శాఖ మంత్రి వివరణ:

కాజీపేటలో రైల్వే వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ సమగ్ర ఇంజిన్, కోచ్, వ్యాగన్ ల ఉత్పత్తి యూనిట్ గా అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర మంత్రి వివరించారు. ప్రస్తుతం రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లు అన్ని రకాల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లలాగా అభివృద్ధి పరుస్తున్నామని కాజీపేట మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లో సమగ్ర కార్యాచరణతో కూడిన పరిశ్రమను డెవలప్ చేస్తున్నామన్నారు.

### 2వ ప్రశ్న:రైల్వే బైపాస్ లైన్ల రీలైన్‌మెంట్:

తెలంగాణలోని వరంగల్ నగరానికి ఇరువైపులా రెండు రైల్వే బైపాస్ లైన్లను జీఓఐ ప్రతిపాదించింది. రెండు బైపాస్ లైన్లు-ఒకటి నష్కల్ నుండి హసన్‌పర్తి (24.55 కి.మీ), రెండవది నష్కల్ నుండి చింతల్‌పల్లి (40 కి.మీ) వరంగల్ నగరాన్ని త్రిభుజాకారంలో విభజిస్తూ, విలువైన వ్యవసాయ భూములు, నివాస ప్రాంతాల గుండా వెళుతూ, వరంగల్ నగరం ప్రణాళికాబద్ధమైన విస్తరణకు, అభివృద్ధికి అడ్డుగా మారుతున్నాయని, వరంగల్ నగరం మొత్తం అభివృద్ధిని, మామునూర్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతాన్ని కూడా ప్రభావితం చేస్తుందని, కావున వరంగల్ నగరాన్ని మూడు ముక్కలు చేసి, నగర అభివృద్ధికి అంతరాయం కలిగిస్తున్న బైపాస్ లైన్ల ప్రతిపాదనలను దయచేసి పునఃపరిశీలించేలా ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ మంత్రిని కోరారు. రైల్వే శాఖ మంత్రి వివరణ: పార్లమెంట్ సభ్యురాలు చేయబోయే సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు.

### 3వ ప్రశ్న: కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు:

విశాఖపట్నం జోనల్ హెడ్‌క్వార్టర్‌గా కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే రాయగఢ్ డివిజన్‌ను ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త జోన్ రావడంతో సౌత్ సెంట్రల్ రైల్వేలో మరో డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఎందుకంటే దక్షిణ మధ్య రైల్వేలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు కొత్త విశాఖపట్నం జోన్‌లో విలీనం కానున్నాయని, ఇప్పుడు కేవలం సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే దక్షిణ మధ్య రైల్వేలో ఉంటాయని, అందువల్ల రైల్వేకు దాదాపు 48.6 శాతం ఆదాయాన్ని అందిస్తున్న కాజీపేట ప్రధాన కార్యాలయంగా కొత్త డివిజన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోరారు.

### రైల్వే శాఖ మంత్రి వివరణ:

గత ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులతో పోలిస్తే ప్రస్తుతం రూ.5 వేల కోట్ల పై చిలుకు నిధులు తెలంగాణ రాష్ట్రానికి రైల్వే పనుల కోసం కేటాయించామని రైల్వే అభివృద్ధి విస్తరణ ప్రస్తుతం సునాయాసంగా జరుగుతున్నందున ఆ అంశం ఆలోచించటం లేదన్నారు.

### 4వ ప్రశ్న: కాజీపేట రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌ల పెంపు

ప్రస్తుతం కాజీపేట రైల్వే స్టేషన్‌లో 3 ప్లాట్ ఫారమ్‌లు మాత్రమే ఉన్నాయి. ఈ స్టేషన్ గుండా ప్రతిరోజూ (60) ప్యాసింజర్ రైళ్లు,15 నుండి 20 గూడ్స్ రైళ్లు ప్రయాణిస్తున్నాయి. ఇది సికింద్రాబాద్ - బల్హర్ష, బల్హర్ష - విజయవాడ, సికింద్రాబాద్ - విజయవాడ మార్గాలలో ఉంది. ఈ స్టేషన్ గుండా 3 డైరెక్షన్ లలో రైళ్లు ప్రయాణిస్తున్నాయి. సరిపడా ప్లాట్‌ఫారమ్‌లు లేకపోవడంతో ఔటర్ స్టేషన్లలో ప్యాసింజర్ రైళ్లను నిలిపివేస్తుండడంతో ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతూ రైళ్ల సమయాల్లో జాప్యం జరుగుతోంది. కాజీపేట స్టేషన్‌లో మరో 3 ప్లాట్‌ఫారమ్‌లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే శాఖ మంత్రి వివరణ: జాతీయ కార్యాచరణలో భాగంగా చేపట్టిన అమృత్ తరహా అభివృద్ధిని అమలుపరుస్తున్నామన్నారు.

# బొమ్మలకుంటలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలం

## సందర్శించిన అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - పటాన్ చెరు



బొమ్మలకుంటలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సందర్శించారు. అమీన్పూర్ మండలం దయారా గ్రామపంచాయతీ పరిధిలో బొమ్మలకుంట రెవెన్యూకు సంబంధించిన సర్వే నంబర్ 30 లో ప్రభుత్వ భూమిని కొంతమంది బడా బాబులు కబ్జా చేసి ప్లాట్లు వేసి ఇండ్లు నిర్మిస్తున్నారని కొన్ని టీవీ ఛానల్లో, పత్రికల్లో వార్తలు రావడంతో అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడున్న బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులతో మాట్లాడగా వారందరూ పొంతన లేని సమాధానం చెబుతున్నారని, మిమ్మల్ని ఎవరు ఇక్కడ పెట్టారని అడిగితే సరైన సమాధానం చెప్పలేక దాటే వేసే ధోరణితో మాట్లాడుతున్నారన్నారు. భూ కబ్జాదారులు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వ్యక్తులను ఇక్కడ ఉంచడం వల్ల ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. గ్రామ ప్రజలు ఎవరైనా ఆ ప్రాంతానికి వెళ్లి వాళ్లని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా అమీన్పూర్ ప్రభుత్వ అధికారులు తహసిల్దార్ ఇక్కడ కట్టిన కట్టడాలను వెంటనే తొలగించి యూపీ, బీహార్ వ్యక్తులను ఇక్కడ నుండి పంపియాలని, అదేవిధంగా ప్రభుత్వ భూమిని రక్షించాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి యోగ, మోర్చా మండల అధ్యక్షులు వెంకటేష్, బొమ్మలకుంట బిజెపి భూత్ అధ్యక్షులు దేవేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సారంగాపూర్ కెజిబివిలో ఆరుగురు విద్యార్థినులకు అస్వస్థత



జగిత్యాల జిల్లా, సారంగాపూర్ మండల కేంద్రంలోని కసూర్బా గురుకుల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు బుధవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హాస్టల్ సిబ్బంది వారిని వెంటనే వైద్య చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం వారిని మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చలిని తట్టుకోలేక ఆ విద్యార్థినులు శ్వాస తీసుకోవడంలో కొంత ఇబ్బంది పడ్డారని, వైద్య చికిత్స తర్వాత వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారులతో పాటు గురుకుల పాఠశాల అధికారులు ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పంబా ఆరట్టు ఉత్సవం





టైమ్స్ ఆఫ్ వార్త - వర్దన్నపేట




అయ్యప్ప మాలదారులు ఇల్లంద గ్రామంలోని అయ్యప్ప ఆలయం నుండి పంబా ఆరట్టు ఉత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి ఉత్సవ మూర్తులను అయ్యప్ప స్వాముల శరణు ఘోషల మధ్య పెటతుళ్ళి ఆడుతూ, స్వామి దింతక్కతోం తోం.. అయ్యప్ప దీంతక్కతోం తోం... అంటూ విభూది, చందనం పూసుకొని భక్తి పారవశ్యంతో అయ్యప్ప స్వామి భజనలు చేస్తూ గురు స్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో స్వామి వారినీ ఊరేగింపుగా గ్రామంలోని ఊర చెరువు వద్దకు చేరుకుని స్వామి వారికి పంచామృత అభిషేకంలు చేసి ఆలయప్రవేశం గావించారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి అనుగ్రహం వలన



ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మన ప్రాంతం పాడి పంటలతో అభివృద్ధి చెందాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి, పెంచాల కుమారస్వామి, సలెందర్ రెడ్డి గురు స్వాములు, అయ్యప్ప దీక్ష స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024


## పరకాల ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షురాలుగా డాక్టర్ రజిని రుద్రమ

### ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

టైమ్స్ ఆఫ్ వార్త - పరకాల



ఆర్టీసీ పరకాల డిపో బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షురాలుగా డాక్టర్ రజిని రుద్రమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పరకాల డిపో బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ తెలిపారు. బుధవారం పరకాల పట్టణంలోని గౌడ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ పరకాల డిపో బీసీ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సెక్రటరీ శ్రీలత, గ్యారేజ్ సెక్రటరీ అనిల్ కుమార్, చీఫ్ అడ్వైజర్ బాబురావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి దుర్గయ్య, వరంగల్ రీజినల్ ఎం.సాంబయ్య, డిపో ప్రచార కార్యదర్శి వి.వై.స్వామి తదితరుల ఆమోదంతో పరకాల డిపో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షురాలుగా డాక్టర్ రజిని రుద్రమను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆమెను ఉద్యోగ సంఘ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిని రుద్రమ మాట్లాడుతూ ఆర్టీసీలో బీసీ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## గ్రంధాలయ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్



నూతన గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం గ్రేటర్ హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన డిసిసిబి డైరెక్టర్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.

## మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



టైమ్స్ ఆఫ్ వార్త - రాయపర్తి

అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వజినపల్లి శ్రీనివాస్ ఇటీవల మరణించగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుడి స్వగృహానికి చేరుకొని చిత్రపటానికి పూలు జల్లి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



టైమ్స్ ఆఫ్ వార్త - అమీన్పూర్

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీ సాయి విడోస్ కాలనీలో శ్రీ తన్నీరు శ్రీనివాస్ (గంట స్వామి) ఆధ్వర్యంలో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి 3వ మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హాజరై, స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, దాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందన

# సీడీఎఫ్ నిధులను దుర్వినియోగం కానివ్వం

- భువనగిరి హౌసింగ్ బోర్డ్ డ్రైనేజీ పైప్‌లైన్ అస్తవ్యస్త పనులను పరిశీలించిన అధికారులు
- నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులను కాంట్రాక్టర్‌తో చేయిస్తాం
- డ్రైనేజీ మురికి నీరుగృహాలలో ప్రవహించకుండా 24 గంటల్లో చర్యలు చేపడుతాం
- నాణ్యత ప్రమాణాలు కలిగిన 300ఏంఏం పైపులను వేస్తున్నాం
- యాదాద్రి భువనగిరి జిల్లా పంచాయతీరాజ్ అధికారుల వెల్లడి
- హౌసింగ్ బోర్డ్ పైప్ లైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించాల్సిన భాధ్యత పంచాయతీరాజ్, మున్సిపల్ ఇంజనీర్లదే
- మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతన ప్రమోద్ కుమార్







టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

హౌసింగ్ బోర్డ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులు అస్తవ్యస్తం అన్న శీర్షిక టైమ్స్ ఆఫ్ వార్త తెలుగు దినపత్రికలో బుధవారం ప్రచురితమైన వార్తకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ అధికారులు స్పందించి బుధవారం కాంటాక్ట్ ఏపి హౌసింగ్ బోర్డ్ కాలనీలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనుల నాణ్యత ప్రమాణాలతో పాటు అస్తవ్యస్తంగా పంచాయతి రాజ్ అధికారులు కాంట్రాక్టర్‌తో చేపట్టుతున్న పనులపై పంచాయతీరాజ్ అధికారులు బుధవారం స్పందించారు. ఏపీ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గత పది నెలలుగా సీడీఎఫ్ నిధులతో చేపట్టుతున్న మురికి కాలువ, డ్రైనేజీ పనులను పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లతో పాటు భువనగిరి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పోతన ప్రమోద్ కుమార్, ఇతర అధికారులతో బుధవారం నిషితగా పరిశీలించారు. మురికినీరు చేరుతున్న గృహ ఆవాసాల యజమానులతో సంప్రదించారు. మురికి నీరు ప్రవహించకుండా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించినట్లు పంచాయతీరాజ్ అధికారులు తెలిపారు. అంతేగాక నాణ్యత ప్రమాణాలతో కూడుకున్న పైపులతో నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేగాక గత కొన్ని నెలలుగా జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక పైప్ లైన్ వేసేందుకు త్రవ్విన రోడ్లను తిరిగి సిసి రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ పనులను సాధ్యమైనంత త్వరలో కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులను గురిచేయకుండా సత్వరమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సుధగాని మల్లేష్‌తో కోరారు. పనుల్లో ఇటువంటి జాప్యం చోటు చేసుకుంటే తిరిగి పంచాయతీరాజ్ అధికారులతో పర్యవేక్షితామని తెలిపారు. అంతేగాక కాలనీవాసులు గత కొన్ని నెలలుగా ఇబ్బందులకు గురవుతున్నారన్న విషమంపై ప్రమోద్ కుమార్ ఆవేదన వ్యక్తపరిచారు. సత్వరమే పైపులైన్ పనులను పూర్తి చేసి సిసి రోడ్లను వేస్తామని ఆయన తెలిపారు.

## మిత్రుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు మేడారపు చేయూత



టైమ్స్ ఆఫ్ వార్త - పాలకుర్తి

చిన్న నాటి మిత్రుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడారపు సుధాకర్, పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు బియ్యం అందించి, ఆర్థిక సహాయం చేసి చేయూత నందించారు. పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశానుసారం తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ జేఏసి రాష్ట్ర కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మేడారపు సుధాకర్ తన చిన్న నాటి మిత్రుడైన పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మృతుడు కన్నెబోయిన (నాంపల్లి) రమేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా రమేష్ భార్య అనితను పరామర్శించి 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మగాని మహేష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కామారపు సునీల్, ఆకుల నాగరాజు, గాంధారి శ్రీను, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ గజ్జి జనార్ధన్, జంపాల కృష్ణ, దేశబోయిన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడికి ఈగ మల్లేశం నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త - వర్ధన్నపేట

స్వాతంత్ర్య సమరయోధుడికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం నివాళులు అర్పించారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన జమాల్ పూర్ రామ్ చందర్ జీ ప్రథమ సంవత్సరీకం సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలువేరు కుమారస్వామి, టింగిల్ కార్ హుస్సేన్ జీ, కరిమిళ్ళ సంపత్ రావు, భాషబోయిన సంపత్ యాదవ్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## మాస్ జనగామ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి

### మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవిందర్

టైమ్స్ ఆఫ్ వార్త - స్టేషన్ ఘనపూర్



పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఈనెల 15వ తేదీ ఆదివారం రోజున జనగామ జిల్లా కేంద్రంలోని వైఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం. (మాస్) ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్ పిలుపునిచ్చారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, రాష్ట్ర కార్యదర్శి గాదె సుధాకర్ లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద సంఖ్య కలిగిన ఏకైక కులంగా ఉన్నప్పటికీ మాదిగ సామాజిక వర్గం ఐక్యంగా లేకపోవడం వలన అనేక రంగాల్లో అవమానాలు ఎదుర్కొంటూ ఆర్థికంగా, రాజకీయంగా నష్టపోతుందన్నారు. వివిధ పార్టీలలో సంఘాల పేరుతో విడివిడిగా, గుంపులు గుంపులుగా ఉన్న వారందరిని ఒకే వేదిక మీదకు తీసుకురావడమే లక్ష్యంగా సమావేశాలు ఏర్పాటు చేస్తూ అందరిని కలుపుకొని కమిటీల నిర్మాణం చేస్తుందని తెలిపారు. జనగామ జిల్లాలోని మాదిగలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు అరూరి కార్తీక్, గుర్రం శ్రీను, గుర్రం రాజు, మునిగ ప్రవీణ్, మరుపట్ల దావీదు, నలిమేల చరణ్, గడపకు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎంసిహెచ్ఆర్డి లో నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. బుధవారం శాసనసభ, శాసన పరిషత్ సభ్యులకు ఏర్పాటు చేసిన కార్య విధానం, కార్యక్రమం నిర్వహణ నియామవళి పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ లో అనుసరించే విధానాలు, చట్టాలపై అవగాహన, తదితర అంశాలను వివరించడం జరిగిందన్నారు. సభ గొప్పతనం, ప్రజలకు ఎలాంటి మెసేజ్ ఇవ్వాలని అనే అంశాలపై ఈ ప్రోగ్రాం ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024


## గ్రేటర్ వరంగల్

## నాయి బ్రాహ్మణ అధ్యక్షులుగా కస్తూరి సతీష్

**తొలిసారి బ్యాలెట్ ద్వారా అధ్యక్షుని ఎన్నుకున్న నాయి బ్రాహ్మణులు**

టైమ్స్ ఆఫ్ వార్త - వరంగల్



గ్రేటర్ వరంగల్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్ష ఎన్నికలు మంగళవారం ఎల్బీ నగర్ లోని కాస్మో ఫంక్షన్ హాల్ లో అడహక్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్యాలెట్ ద్వారా నిర్వహించారు. అధ్యక్ష పీఠానికి ముగ్గురు సభ్యులు పోటీపడగ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు జరిగిన ఓటింగ్ లో 730 ఓట్లు పోలయ్యాయి. ఇందులో కస్తూరి సతీష్ 388, మామిడాల బాలు 240, మేడిపల్లి కర్ణాకర్ 66, ఓట్లు పడగా 148 ఓట్ల ఆధిత్యతో సమీప ప్రత్యర్థి మామిడాల బాలు పై కస్తూరి సతీష్ విజయం సాధించారు. ఈ ఎన్నికల కార్యక్రమ నిర్వహణ సభ్యులు కొడెపాక రాజేందర్, మేడిపల్లి దశరథం, నాగరాజు, మధు, వేణు తదితరుల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత నడుమ బ్యాలెట్ పత్రాలతో నిర్వహించి గ్రేటర్ వరంగల్ అధ్యక్షులుగా కస్తూరి సతీష్ గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ నలుమూలల నుండి నాయి బ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈగ మల్లేశం

టైమ్స్ ఆఫ్ వార్త - వరంగల్



నూతన వధూవరులను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు. బుధవారం వరంగల్ మహా నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాసర్ల రాజు కుమారుని వివాహం (సిద్ధార్థ-యామిని) నగరంలోని నర్సంపేట రోడ్డులోని కోటగండి సమీపంలో ఉన్న పిడిఆర్ గార్డెన్స్ లో జరగగా, ఈ వివాహానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించారు. ఈ కార్యక్రమంలో బాల్నే శరత్ బాబు, బేతి అశోక్ బాబు, సిలువేరు కుమారస్వామి, కరిమిళ్ళ సంపత్ రావు, భాషబోయిన సంపత్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

## విష్ణు ప్రధాన అనుచరుడు కిరణ్‌ను అరెస్ట్



హైదరాబాద్: జల్‌పల్లిలో ఉద్రిక్త పరిస్థితుల నడుమ మంచు విష్ణు ప్రధాన అనుచరుడు కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మనోజ్‌పై దాడి కేసులో ఆయనను పహాడీ షరీఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజుల క్రితం తనపై దాడి జరిగిందని మనోజ్ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. మరో నిందితుడు వినయ్ కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలుస్తోంది.


# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**కార్యకర్త కుటుంబానికి రెండు లక్షల భీమా చెక్కు అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - రాయపర్తి

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భరోసా ఇచ్చారు. బుధవారం రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన ఎండి మన్సూర్ అనే బిఆర్ఎస్ కార్యకర్త ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా బాధిత కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ తరపున రెండు లక్షల రూపాయల భీమా చెక్కును దయాకర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే పార్టీ కార్యకర్తలను కాపాడుకోవటంలో బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని, ఇటీవలే దేవరుప్పులలో నష్టపోయినా రైతుకు రూ.5 లక్షలు, పాలకుర్తిలో చనిపోయిన శ్రీను కుటుంబానికి రూ.3 లక్షలు ఇచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల



పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బందు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి వినూత్న ఆవిష్కరణలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)..



పంట కొనుగోళ్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమీపంలోని కొనుగోలు కేంద్రాల వివరాలు.. తదితర సమాచారాన్ని అన్ని భాషల్లో ఆయా యాప్‌లు, వెబ్‌సైట్లల్లో అందుబాటులోకి తెస్తున్నారు. ఐఐటీ-హెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ.. రైతును లాభసాటిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణలు రూపొందుతున్నాయన్నారు. విద్య, పరిశ్రమల భవిష్యత్తు, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు విద్యార్థులను ప్రోత్సహించడమే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ హ్యాకథాన్‌లో ప్రతిభ కనబర్చిన మొదటి నాలుగు టీమ్‌లను ఎంపిక చేసి ఒక్కో టీమ్‌కు రూ.లక్ష నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్లు వెల్లడించారు.

## రాజ్యసభ చైర్మెన్‌ది పక్షపాత ధోరణి

(మొదటి పేజీ తరువాయి)..



పరిస్థితిని తెచ్చిపెట్టారు. అందుకే అవిశ్వాసం తీర్మానం తీసుకురావాల్సి వచ్చింది. రాజ్యాంగం గురించి చాలా ఆలోచించిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే మేము ఈ చర్య తీసుకున్నాం. అదే దేశ ప్రజలకు చెప్పాలనుకుంటున్నాం" అని అన్నారు. "రాజ్యాంగం, రాజ్యాంగ సంప్రదాయానికి బదులు ఆయన తన తదుపరి పదోన్నతి కోసం ప్రభుత్వ ప్రతినిధిగా పనిచేస్తున్నారు. సభకు సంరక్షకుడిగా, ప్రతి సభ్యుని హక్కుల పరిరక్షకుడిగా చైర్మెన్ రాజకీయాలకు అతీతంగా ఉండాలి. కానీ ప్రతిపక్ష పార్టీలను బహిరంగంగా విమర్శించే అధికార పక్షానికి అధికార ప్రతినిధిలా ప్రవర్తించే ఉపరాష్ట్రపతిని మన చరిత్రలోనే తొలిసారి చూస్తున్నాం. ఈ నోటీసుతో ముందుకు వెళ్లడం తప్ప మాకు వేరే మార్గం లేకుండా పోయిందని చెప్పడానికి నేను చాలా బాధపడ్డా. గత మూడేండ్లుగా క్లిష్టమైన సమస్యలను లేవనెత్తడానికి సమయం ఇవ్వకుండా, సీనియర్ సభ్యులను సైతం తక్కువ చేసి మాట్లాడారు" అని ఖర్గే అన్నారు."1952 నుండి ఉప రాష్ట్రపతి ఎన్నడూ రాజకీయాలలో పాల్గొనలేదు. అందుకే ఉప రాష్ట్రపతిని తొలగించే తీర్మానాన్ని ఆర్టికల్ 67 కింద తీసుకురాలేదు" అని అన్నారు.

## 'చేతి'కి ఓటేస్తే.. చేతగాని సీఎంను రుద్దారు

(మొదటి పేజీ తరువాయి)..



ప్రజాధనాన్ని లూటీచేసిన సర్కారుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ చీకటి చరిత్రను లిఖించిందన్నారు. సీఎం బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్ నుంచి మొదలుకుంటే 1100 కోట్ల పౌరసరఫరాల స్కామ్, మంత్రి పొంగులేటి కుమారిడికి అప్పజెప్పిన కొడంగల్ లిఫ్ట్ పనుల దాకా అడుగడుగునా వేల కోట్ల అవినీతే తాండవించిదన్నారు. ఇక మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఏకంగా లక్షన్నర కోట్లకు ముఖ్యమంత్రి రేవంత్ వేసిన స్కెచ్ ను చూసి యావత్ సమాజం నివ్వెరపోయిందని, గోదావరి జలాలను మూసీకి తరలించే అంచనాలను రూ. 1100 కోట్ల నుంచి రూ. 5500 కోట్లకు అమాంతం పెంచేయడం మీ దోపిడీకి పరాకాష్ట అని పేర్కొన్నారు.

## ఉత్తమ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అవార్డులిస్తాం

(మొదటి పేజీ తరువాయి)..



గత పదేండ్లలో ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదని తెలిపారు. ప్రమాణస్వీకారం రోజునే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఐడీకార్డులతో పాటు రూల్స్ అండ్ రెగులేషన్స్‌కు సంబంధించిన పుస్తకాలను ఇస్తారనీ, వాటిని ఎవరూ చదవడం లేదని అన్నారు. ఇప్పుడు ఉన్న 119 మంది ఎమ్మెల్యేల్లో 57 మంది నూతనంగా ఎన్నికైన వారే ఉన్నారనీ, వారందరూ కచ్చితంగా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 'ఎంబీబీఎస్ చదివితే డాక్టర్ అవుతారు . ఇంజినీరింగ్ చదివితే ఇంజినీర్ అవుతారు. అలాగే ప్రజల మనస్సు చదివితేనే ప్రజా ప్రతినిధులం అవుతాం' అని గుర్తు చేశారు. ఐదేండ్లపాటు ప్రజలతో మమేకమైతేనే భవిష్యత్తులో గెలుస్తామన్నారు. ప్రస్తుతం ఎన్నికల ఖర్చు పెరిగిపోవడం సమాజానికి మంచిది కాదని తెలిపారు. అతి సామాన్యుడు కూడా పోటీ చేసేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో విమర్శలకు భయపడకుండా ప్రతివిమర్శతో ముందుకుపోవాలని సూచించారు.

**సినిమా రిలీజ్ వాయిదా వేసుకున్న చరిత్ర : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

గతంలో శాసనసభ సమావేశాల సమయంలో సినిమాల రిలీజ్‌లు వాయిదా వేసుకున్న చరిత్ర ఉన్నదని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చలను ప్రజలు అంత ఆసక్తిగా గమనించేవారని తెలిపారు. అందులో రజబ్‌అలీ, రోశయ్య, బోడేపూడి వెంకటేశ్వరరావు, చెన్నమనేని విద్యాసాగర్‌రావు, ఓంకార్, వైయస్ రాజశేఖర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నర్రా రాఘవరెడ్డి తదితరులు గొప్ప వక్తలుగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. సభలో మాట్లాడేందుకు సమాచారం, వాగ్ధాటితోపాటుగా సభా వ్యవహారాలు, నిబంధనలపై కూడా సభ్యులకు అవగాహన ఉండాలన్నారు. అప్పుడే సభ్యులు సభలో అర్థవంతంగా ప్రసంగిస్తారని గుర్తు చేశారు. నూతన సభ్యులతోపాటుగా సభ్యులందరికీ అవగాహన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతున్నదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో చట్టసభలది క్రియాశీల పాత్ర అన్నారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా చట్టాలను రూపొందించాల్సిన బాధ్యత సభ్యులపై ఉందన్నారు. శాసన సభ్యులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా గమనిస్తుంటారనీ, దాని గురించి చర్చించుకుంటారని వివరించారు. సమావేశాలు ప్రత్యక్ష ప్రసారం కావడంతో సభ్యులు ఏం మాట్లాడుతున్నారో ప్రజలకు సులభంగా తెలిసిపోతుందన్నారు. జీరో అవర్, క్వశ్చర్ అవర్, తీర్మానాలు, అడ్జర్న్‌మెంట్ మెన్షన్స్, పాసింగ్ ఆఫ్ బిల్స్, పాసింగ్ ఆఫ్ బడ్జెట్, సభ్యుల మర్యాదలు, ప్రొటోకాల్, వ్యవహారాలు వంటి ముఖ్యమైన కార్యకలాపాలపై సభ్యులకు పూర్తి స్థాయి అవగాహన ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు, 65 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

# బహుజన కులాల మహిళల అస్తిత్వ ఆత్మగౌరవ ప్రతిరూపమే తెలంగాణ తల్లి విగ్రహ రూపం

టైమ్స్ ఆఫ్ వార్త - వర్ధన్నపేట

బహుజన కులాల మహిళల అస్తిత్వ ఆత్మగౌరవ ప్రతిరూపమే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ రూపం అని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు కవులను, కళాకారులను అరుదైన గౌరవంతో ప్రతిష్టాత్మక పురస్కారాలను అందిస్తూ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని, అదేవిధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ విగ్రహ ఏర్పాటును యావత్ తెలంగాణ మహిళ తల్లుల రూపంలో తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుజన సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంత గొప్ప తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేసిన ప్రజా ప్రభుత్వం పై ప్రతిపక్ష పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరమని, గత పది సంవత్సరాలుగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తుంగలో తొక్కి తెలంగాణ గీతాన్ని అవమానపరిచి తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఏనాడు అధికారికంగా ప్రకటించని నాయకులు నేడు సామాన్య మహిళా తల్లుల రూపంపై విషం చిమ్మడం దుర్మార్గమని మండిపడ్డారు. కన్న తల్లికి అన్నం పెట్టనే లేడు పిన్నతల్లికి బంగారు గాజులు చేస్తానని అనే విధంగా గత పది సంవత్సరాలుగా గుర్తురాని తెలంగాణ తల్లి తెలంగాణ సంస్కృతి నేడు గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడగా సంవత్సరంలోపే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం సాక్షిగా ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. ప్రతిపక్షాలు



విమర్శలు చేసే ముందు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066